Edit with WPS Office

# The First Socialist State.

# మొట్టమొదటి సోషలిష్టు దేశం

గత చరిత్ర అంతా, వేరు వేరు యుగాలలో వేరు వేరు రూపాలను వహించిన వర్గ వైరుధ్యాల అభివృద్ధితో కూడి ఉంది. అవి ఏ రూపాలు తీసుకున్నా సమాజంలోని ఒక భాగం మరొక భాగాన్ని దోచోకోవడం గత యుగాలన్నిటిలోని ఒక సాధారణ అంశం.

కమ్యూనిష్టు మేనిఫెస్టో

1. కార్మికవర్గ నియంతృత్వం

బూర్జువా విప్లవానికీ, కార్మికవర్గ విప్లవానికీ మధ్య వ్యత్యాసంపై లెనిన్ విశ్లేషణ ను క్రోడీకరిస్తూ స్టాలిన్ ఈ విధంగా వ్రాసాడు:

కార్మికవర్గ విప్లవానికీ, బూర్జువా వర్గ విప్లవానికీ వ్యత్యాసాన్ని ఐదు ప్రధాన పాయింట్లకు (అంశాలకు) కుదించవచ్చు.

1. బహిరంగ విప్లవానికి ముందు భూస్వామ్య సమాజ గర్భంలో పెరిగి పెద్దదైన రూపాలు, కొంచం అటూ ఇటూగా పెట్టుబడిదారీ క్రమం యొక్క పూర్తి అయిన రూపంలో ఉన్నప్పుడు బూర్జువా విప్లవం సాధారణంగా ప్రారంభమౌతుంది; అయితే సోషలిష్టు క్రమం యొక్క పూర్తి అయిన రూపం లేనప్పుడు లేదా పూర్తిగా లేనప్పుడు కార్మికవర్గ విప్లవం ప్రారంభమౌతుంది.

2. బూర్జువా విప్లవం యొక్క ప్రధాన కర్తవ్యం అధికారాన్ని స్వాధీనం చేసుకోవడం, ఇప్పటికే ఆచరణలో ఉన్న పెట్టుబడిదారీ ఆర్ధికవిధానానికి అనుగుణంగా ఉండేటట్లు చూడటం కాగా, కార్మికవర్గ విప్లవం యొక్క ప్రధాన కర్తవ్యం నూతన సోషలిష్టు ఆర్ధిక వ్యవస్థను నిర్మించడానికి అధికారాన్ని స్వాధీనం చెసుకోవడం.

3. అధికారాన్ని స్వాధీనం చేసుకోవడంతో సాధారణంగా బూర్జువా విప్లవం పరిపూర్ణమౌతుంది. అయితే కార్మికవర్గ విప్లవంలో అధికారాన్నిచేజిక్కించుకోవడం ప్రారంభం మాత్రమే, పాత ఆర్ధిక వ్యవస్తను మార్చడానికి నూతన వ్యవస్థను నిర్మించడానికి ఈ ఆధికారాన్ని ఉపయోగించడం జరుగుతుంది.

4. అధికార పీఠంపై ఒక దోపిడీ సమూహ స్థానంలో మరొక దోపిడీ సమూహాన్ని కూర్చోబెట్టడానికే పరిమితమౌతుంది బూర్జువా విప్లవం, అందుచేత పాత రాజ్య యంత్రాంగాన్ని అది విచ్చిన్నం చెయ్యవలసిన పని లేదు, అయితే కార్మికవర్గ విప్లవంలో అధికార పీఠంనుండి అన్ని దోపిడీ సమూహాలనూ తొలగించి వాటి స్థానంలో శ్రమజీవుల, దోపిడీకి గురౌతున్న వారి నాయకురాలైన కార్మికవర్గాన్ని అధికారంలో కూర్చోబెట్టాలి, అందుచేత పాత రాజ్యపాలనా యంత్రాంగాన్ని విచ్చిన్నం చెయ్యకుండా, దాని స్థానంలో కొత్త దానిని భర్తీ చెయ్యకుండా ఉండలేదు.

5. వారు శ్రమజీవులు, దోపిడీకి గురౌతున్న వారు అయినందుననే ఏ కొంత కాలం పాటైనా బూర్జువావర్గం శ్రమజీవులను, దోపిడీకి గురౌతున్న వారిని సమీకరించలేదు.అయితే కార్మికవర్గ విప్లవంలో, కార్మికవర్గ అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలనే, నూతన సోషలిష్టు ఆర్ధిక వ్యవస్థను నిర్మించాలనే తన ప్రధాన కర్తవ్యాన్ని నిర్వర్తించాలనుకుంటే, కార్మికవర్గం మన్నికైన కూటమిలో శ్రమజీవులను, దోపిడీకి గురౌతున్న వారిని కలుపుకొనగలదు, కలుపుకొనాలి. (SCW 8.22, cf.LCW 27.89.)

Edit with WPS Office

ఆ విధంగా బూర్జువావర్గాన్ని పడగొట్టిన కార్మికవర్గానికి, పెట్టుబడిదారీ విధానం నుండే కాక గతంలో ఉన్న అన్ని సామాజికవర్గాలకూ భిన్నమైన దోపిడీని నిర్మూలించే, నూతన సామాజిక క్రమాన్ని నిర్మించవలసిన కర్తవ్యం ఎదురయ్యింది. కార్మికవర్గ విప్లవంలో మరింత లోతైన మార్పులు ఇమిడి ఉన్నందున గతంలో ఏ విప్లవమూ ఎదుర్కొననన్ని ఎక్కువ ఇబ్బందులను ఎదుర్కొన్నది.

కార్మికవర్గ విప్లవాల స్వభావంలో అంతర్లీనంగా ఇమిడి ఉన్న ఈ ఇబ్బందులు అది మొట్టమొదటి విప్లవం అయినందున అక్టోబరు విప్లవానికి అనివార్యంగా ఎక్కువగా ఉంటాయి. అధికారాన్ని స్వాధీనం చేసుకొని అంతర్గత, బాహ్య శత్రువులను ఓడించి, పోరాటం నుండి ఎర్ర సైన్యాన్ని నిర్మించుకున్న తరువాత, సహకారం తీసుకోవడానికి తనముందు గత అనుభవాలు ఏమీ లేకున్నా, ఏ మిత్రదేశం నుండీ సహాయం లేకపోగా విదేశాలనుండి నిర్వహించిన విధ్వంసానికి గురౌతూ, పునరుద్ధరించిన జోక్యం యొక్క ముప్పును ఎదుర్కొంటూ రష్యా కార్మికవర్గమూ, రైతాంగమూ సోషలిజం నిర్మాణానికి పూనుకున్నది.

వాస్తవానికి అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ఏమంత కష్టమైన పనికాదు. యుద్ధం సృష్టించిన రాజకీయ పరిస్థితుల వలన ఇది సాధ్యమయ్యింది. సైనిక పరాజయం ప్రభావంలో జారు యుగపు ఆర్థిక వెనుకబాటుతనం పతనమయ్యింది. బాహ్యంగా సామ్రాజ్యవాద శక్తులు చావో రేవో తేల్చుకోవలసిన యుద్ధంలో చిక్కుకొని, జోక్యం చేసుకోలేని స్థితిలో ఉన్నారు. (LCW 27.92, SCW 6.162);ఆ తరువాత వారు జోక్యం చేసుకున్నా తమదేశాలలోని స్వంత కార్మికవర్గ తిరుగుబాట్లనుండి వ్యతిరేకతవలన జర్మనీ, హంగరీలలోనూ, ఫ్రాన్సు, బ్రిటన్లలో బోల్షివిక్కులకు మద్దతుగా జరిగిన చర్యలవలనా, ఇబ్బందులను ఎదుర్కొన్నారు. (LCW 3o.386, 33.145, SCW 6.391).

ఈ రాజకీయ అంశాలకు ధన్యవాదాలు, విప్లవం బ్రతికి బట్ట కట్టింది. కాని ఆ తరువాత అధికారానికి జరిగిన పోరాట దశ నుండి సోషలిజం నిర్మాణ దశకు పోయినకొద్దీ జారుల వెనుకబాటుతనం పెద్ద అడ్డంకిగా మారింది:

చరిత్ర యొక్క వంకర టింకర నడక వలన సోషలిష్టు విప్లవాన్ని ప్రారంభించడానికి ఒక దేశం ఎంతగా వెనుకబడి ఉంటే అంతగా పాత పెట్టుబడిదారీ సంబంధాల నుండి సోషలిష్టు సంబంధాలకు మళ్లడంలో అంత కష్టం ఉంటుంది. (LCW 27.89.)

పాశ్చాత్య దేశాలలో దీనికి వ్యతిరేక పరిస్థితి ఉంది. అక్కడి గుత్త పెట్టుబడిదారీ విధానపు పెద్ద ఎత్తున ఉత్పత్తి సృష్టించిన సామాజిక-ఆర్థిక పరిస్థితులూ, సార్వజనీన విద్య, ఉన్నత స్థాయి కార్మిక నైపుణ్యం, కార్మికోద్యమాలు సోషలిష్టు నిర్మాణానికి అనుకూలమైనవి; కాని కార్మికులు సంస్కరణవాద భ్రమల వలన వెనుకకు తగ్గినప్పుడు, అనువైన రాజకీయ పరిస్తితులు లోపిస్తాయి. రష్యా, జర్మనీలను పోల్చి చూపడం ద్వారా లెనిన్ ఈ వైరుధ్యాన్ని ఎత్తి చూపాడు:

ఆధునిక శాస్త్ర విజ్ఞానం ఆవిష్కరణలపై ఆధారపడిన పెట్టుబడిదారీ ఇంజనీరింగు పరిశ్రమలు లేకుండా సోషలిజం ఊహించలేనిది.... అదేసమయంలో కార్మికవర్గం పాలకవర్గంగా లేకపోతే సోషలిజం ఊహించలేనిది.... ఒకవైపున ఆర్థిక ఉత్పాదకతా మరియు సామాజిక పరిస్థితుల భౌతిక సాక్షాత్కారానికి మరోవైపున రాజకీయ పరిస్థితులకూ, అత్యంత అద్భుతమైన స్వరూపాలుగానూ 1918లో జర్మనీ, రష్యాలు రెండూ మారాయి. (LCw 32.334.)

అందుకనుగుణంగా రష్యాతో పోల్చినప్పుడు పాశ్చాత్య దేశాలలో విప్లవం మెల్లగా

Edit with WPS Office

వస్తుంది, కాని అది వచ్చినప్పుడు తక్కువ కష్టంతో వస్తుందని లెనిన్ వాదించాడు. అధికారాన్ని సులభంగా గెలుచుకోవడం చూసి మోసపోవద్దనీ, ఎందుకంటే వారికి పెద్ద కష్టాలు ముందు ఉన్నాయనీ అదేసమయంలో లెనిన్ హెచ్చరించాడు:

యూరపులో సోషలిస్టు విప్లవం రావడానికి కావలసిన ఆర్థిక అవసరాలను గురించి జాగ్రత్తగా ఆలోచించిన ఎవరికైనా యూరపులో దానిని ప్రారంభించడం చాలా కష్టమనీ, కాగా దానిని ప్రారంభించడం మనకు చాలా సులభమనే విషయంపై వారికి స్పష్టత ఉండాలి; కాని ఆ విప్లవాన్ని కొనసాగించడం వారికి సులభం కాగా మనకు దానిని కొనసాగించడం చాలా కష్టం. ఈ వాస్తవిక పరిస్థితి అసాధారణంగా పదునైన మరియు కష్టమైన చారిత్రిక మలుపును మాకు అనుభవంలోకి తెచ్చింది. (LCW27.93.)

అందుచేత, రష్యా విప్లవాన్ని మొత్తంగా చూస్తే : ప్రపంచంలో ఈ కార్మిక విప్లవమూ ఎదుర్కోనవలసిన అవసరం లేని అసాధారణమైన క్లిష్ట పరిస్థితులలో మనం మన విప్లవాన్ని ప్రారంభించాము, అని అతను ముగించాడు. (LCW 28.137.)

Edit with WPS Office

# The First Socialist State.

The history of all past society has consisted in the development of class antagonisms, antagonisms that assumed different forms at different epochs. But, whatsoever form they have taken, one fact is common to all past ages, namely the exploitation of one part of society by theother.

-Communist Manifesto.

1. The Proletarian Revolution.

Summarising Lenin's analysis of the differences between the bourgeois and the proletarian revolution, Stalin wrote:

The distinction between the proletarian revolution and, the bourgeois revolution may be
reduced to five main points.

1. The bourgeois revolution usually begins when there exist more or less finished forms of the capitalist order, forms which have grown and ripened within the womb of feudal society prior to the open revolution; whereas the proletarian revolution begins when finished forms of the socialist order are either absent or almost completely absent.

2. The main task of the bourgeois revolution consists in seizing power and making it conform to the already existing ,bourgeois economy, whereasthe main task of the proletarian revolution consists in seizing power in order to build up a new socialist economy.

3. The, bourgeois revolution is usually consummated with the seizure of power, whereas in the proletarian revolution the seizure of power is only the beginning, and power is used as a lever for transforming the old economy and, organising the new one.

4. The bourgeois revolution limits itself to substituting one group of exploiters for another in the seat of power, and therefore it need not break up the old state machine; whereas the proletarian revolution removes all the exploiting groups from power and places in power the leader of all the toilers and exploited, the class of proletarians, in view of which it cannot abstain from breaking up the old state machine and replacing it with a-new one.

5. The bourgeois revolution cannot rally the millions of the toiling and exploited masses for any length of time, for the very reason that they are toilers and exploited; whereas the proletarian revolution can and must join them, as toilers and exploited, in a durable alliance with the proletariat, if it wishes to carry out its main task of consolidating the power of the proletariat and building the new socialist economy. (SCW 8.22, cf.LCW 27.89.)

Thus, having overthrown the bourgeoisie, the proletariat is confronted with the task of constructing a new social order, which will differ not only from capitalism but

Edit with WPS Office

from all previous forms of class society in that it brings exploitation to an end. It follows that the proletarian revolution involves more profound changes, and therefore greater difficulties, than any previous revolution.

Further, these difficulties, inherent in the nature of proletarian revolutions, were necessarily at their greatest in the October Revolution, because it was the first. After seizing power and defeating their enemies, internal and external, with a Red Army created in the thick of the fighting, the Russian workers and, peasants turned to the task of building socialism with no experience to draw on, with no help from any friendly state harassed by sabotage organised from abroad, and faced with the threat of renewed intervention.

The actual seizure of power had not been so difficult. This was due to the political situation created by the war. Internally, the backward economy of the Tsarist era had collapsed under the impact of military defeat. Externally, the imperialist powers, locked together as they were in mortal combat, were unable to intervene (LCW 27.92, SCW 6.I62); and later, when they did intervene, they were hampered by the opposition of their own workers-revolutionary uprisings in Hungary and Germany, actions in support of the Bolsheviks in France and Britain (LCW 3o.386, 33.145, SCW 6.39I).

Thanks to these political factors, the revolution survived. But then, as it passed from the struggle for power to socialist construction, the backwardness of Tsarism became a major obstacle :

The more backward the country which, owing to the zigzags of history, has proved to be the one to start the socialist revolution, the more difficult it is for her to pass from the old capitalist relations to socialist relations. (LCW 27.89.)

In the West the reverse situation obtained. There, the socio-economic conditions of monopoly capitalism-large-scale production, universal literacy, and a high level of labour skill and trade-union organisation-were favourable to socialist construction; but, so long as the workers were held back by reformist illusions, the political conditions were lacking. Lenin pointed the contrast by comparing Russia with Germany:

Socialism is inconceivable without large-scale capitalist engineering based on the latest discoveries of modern science. . . . At the same time socialism is inconceivable unless the proletariat is the ruler of the state. . . . In 1918, Germany and Russia had become the most striking emibodiment of the material realisation of the economic productive and socio-economic conditions for socialism, on the one hand, and the political conditions, on the other. (LCw 32.334.)

Accordingly, Lenin argued that in the West the revolution would be slower in coming than it was in Russia but less difficult when it did come; and at the same time he warned the Bolsheviks not to be deceived by the ease with which they had won power, because their greatest difficulties lay ahead :

Anyone who has given careful thought to the economic requisites of the socialist revolution in Europe must be clear on the point that in Europe it will be

Edit with WPS Office

immeasurably more difficult to start, whereas for us it was immeasurably easier to start; but it will be rnore difficult for us to continue the revolution than it will be over there. This objective situation has caused us to experience an extraordinarily sharp and difficult turn in history. (LCW27.93.)

Looking at the Russian revolution as a whole,therefore, he concluded :

We began our revolution in unusually difficult conditions, such as no other workers' revolution in the world will ever have to face. (LCW 28.137.)